దీప్తికి భారీ నజరానా..

- రూ. కోటి నగదు పురస్కారం.. గ్రూప్ -2 ఉద్యోగం
- 500 గజాల ఇంటిస్థలం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయంపై క్రీడాభిమానుల హర్షం
- స్వగ్రామం కల్లెడలో సంబురాలు..

03

www.aksharadarbar.com
శనివారం 07, సెప్టెంబర్ 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :185 | పేజీలు : 06 | వెల : 05

కాటారంలో వైట్ కాలర్స్..!

(ఇక్కడ అన్ని పంచాయితీలు తెంపబడును)

- పంచాయితీల పేరుతో సెటిల్మెంట్లు
- గొడవలు సృష్టించడమే వారి పని
- జేబులు గుల్ల చేసుకుంటున్న బాధితులు
- పోలీస్‌శాఖ నజర్

02

కాటారం సబ్‌డివిజన్ మండలాల్లో వైట్ కాలర్స్ వ్యక్తులు హల్చల్ సృష్టిస్తున్నారు.తెల్లారడమే ఆలస్యం .. తెల్ల అంగీలు తొడుక్కుంటారు.. టిప్‌టాప్‌గా తయారై ఇక పంచాయితీల పేరుతో బరితెగిస్తున్నారు.కష్టపడకుండా పైసలు కమాయించొచ్చనే కారణంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలో కొందరు వ్యక్తులు ఇదే పనిగా ఎంచుకుంటున్న తీరు చర్చనీయాంశమవుతున్నది.మాకు వాళ్లు,వీళ్లు ప్రతి ఒక్కరూ తెలుసనీ.. ఎక్కడైనా మాదే నడుస్తుందని గొప్పలు చెబుతుండగా నిజమే అని నమ్ముతున్న సామాన్య జనం వాళ్లు అడిగినంత డబ్బులు ఇస్తుండడం గమనార్హం.వీరికి కొన్ని రాజకీయ పార్టీల నేతలు అండగా ఉంటుండంగా మాకెవ్వరు అడ్డంటూ వైట్ కాలర్స్ వ్యక్తులు హవా చేస్తున్నారు.అయితే ఇదే పనిగా ఎంచుకున్న కొందరు వైట్ కాలర్స్ వ్యక్తులు రోజూ రోజూ తమ ఆగడాలను పెంచుకుంటూ పోతున్నారు. వైట్ కాలర్స్ వ్యక్తుల్లో మాజీ ప్రతినిధులు,కొందరు ప్రజాసంఘాల నాయకులు,స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ వ్యక్తులు ఉంటుండగా వారు రోజూ సెటిల్మెంట్లే పనిగా భావిస్తున్నారు. పనిచేయకుండానే పైసలు వస్తున్నాయనే నెపంతో కొందరు యూత్ వీరిని ఆదర్శంగా తీసుకుంటున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది.ఇలాంటి వ్యక్తులను అరికట్టకుంటే రాబోయే రోజుల్లో వీరి ఆగడాలు మరింత ఎక్కువైతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. – కాటారం, అక్షర దర్బార్

కొలువు దీరిన గణనాథులు

ఎల్లం బజార్‌లో భారీ విగ్రహం

వినాయక చవితిని పురస్కరించుకుని వాడవాడనా గణనాథుడు కొలువు తీరాడు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అతిపెద్దదైన 40 అడుగులతో కూడిన వినాయకుడి విగ్రహాన్ని వరంగల్ లోని ఎల్లంబజార్ లో భద్రకాళి హిందూ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసింది. ఆకుతోట సంజీవ్ ఆధ్వర్యంలో వెలిసిన ఈ విగ్రహం భక్తులను ఆకట్టుకుంటుంది. శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో ఇక్కడ పూజలు చేశారు. ఇంత పెద్ద విగ్రహం ఏర్పాటు కావడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇదే మొదటిసారి.

- అక్షర దర్బార్, వరంగల్

– లోపలిపేజీల్లో ..

హైదరాబాద్ సీపీగా సీవీ ఆనంద్

సీవీ ఆనంద్

శ్రీనివాస్ రెడ్డి

- విజిలెన్స్ డీజీగా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి..
- ఏసీబీ డీజీగా విజయ్ కుమార్
- పోలీస్ పర్సనల్ అదనపు డీజీగా మహేశ్ భగవత్..
- తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీలు..

02

కాంగ్రెస్ నాయకులే బాధ్యత వహించాలి

- ప్రజా పాలన పేరు చెప్పి చెప్పి నరహంతక పాలన
- అధికారంలోకి వచ్చిన నాటి నుంచే నెత్తుటి ఏరులు
- ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో రఘునాథపాలెం వద్ద మకాం వేసి ఉన్న దళంపై గ్రేహౌండ్స్ బలగాల దాడి
- ఇన్ ఫార్మర్ సమాచారంతో దంతేవాడ జిల్లా ఆండ్రి వద్ద పీఎల్జీఏపై కాల్పులు
- మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ప్రకటన విడుదల

03

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

కాటారంలో

వైట్ కాలర్స్!

(ఇక్కడ అన్ని పంచాయితీలు తెంపబడును)

- పంచాయితీల పేరుతో సెటిల్మెంట్లు
- గొడవలు సృష్టించడమే వారి పని
- జేబులు గుల్ల చేసుకుంటున్న బాధితులు
- పోలీస్‌శాఖ నజర్

కాటారం,అక్షర దర్బార్ : కాటారం సబ్‌డివిజన్ మండలాల్లో వైట్ కాలర్స్ వ్యక్తులు హల్చల్ సృష్టిస్తు న్నారు.తెల్లారడమే ఆలస్యం ..తెల్ల అంగీలు తొడుక్కుం టారు.. టిప్‌టాప్‌గా తయారై ఇక పంచాయితీల పేరుతో బరితెగిస్తున్నారు.కష్టపడకుండా పైసలు కమాయించొ చ్చనే కారణంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలో కొందరు వ్యక్తులు ఇదే పనిగా ఎంచుకుంటున్న తీరు చర్చనీయాంశమవుతు న్నది.మాకు వాళ్లు, వీళ్లు ప్రతి ఒక్కరూ తెలుసనీ.. ఎక్కడైనా మాదే నడుస్తుందని గొప్పలు చెబుతుండగా నిజమే అని నమ్ము తున్న సామాన్య జనం వాళ్లు అడిగి నంత డబ్బులు ఇస్తుండడం గమనార్హం.వీరికి కొన్ని రాజకీయ పార్టీల నేతలు అండగా ఉంటుండంగా మాకెవ్వరు అడ్డంటూ వైట్ కాలర్స్ వ్యక్తులు హవా చేస్తున్నారు.అయితే ఇదే పనిగా ఎంచుకున్న కొందరు వైట్ కాలర్స్ వ్యక్తులు రోజూ రోజూ తమ ఆగడాలను పెంచుకుంటూ పోతున్నారు. వైట్ కాలర్స్ వ్యక్తుల్లో మాజీ ప్రతినిధులు, కొందరు ప్రజాసంఘాల నాయకులు,స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ వ్యక్తులు ఉంటుండగా వారు రోజూ సెటిల్మెంట్లే పనిగా భావిస్తు న్నారు. పనిచేయకుండానే పైసలు వస్తున్నాయనే నెపంతో కొందరు యూత్ వీరిని ఆదర్శంగా తీసుకుం టున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది. ఇలాంటి వ్యక్తులను అరికట్టకుంటే రాబోయే రోజుల్లో వీరి ఆగడాలు మరింత ఎక్కువైతాయని పలువురు అభిప్రా యపడుతున్నారు.

పంచాయితీ పేరుతో సెటిల్మెంట్లు

కాటారం సబ్ డివిజన్ మండలాల్లో కొందరు వైట్ కాలర్స్ వ్యక్తులు పంచాయితీల పేరుతో సెటిల్మెంట్లు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు.వీరంతా ఒక టీం గా ఏర్పడుతుండగా టీం పెద్దకు, సభ్యునికో రేట్‌ను ఫిక్స్ చేసుకుంటున్నారు. టీం కెప్టెన్‌కు పెద్ద మొత్తంగా ఉంటుండగా సభ్యులకు రోజుకి వెయ్యితో పాటు మందు,విందు ఇచ్చి వ్యవస్థను పెంచిపోషించుకుంటు న్నారు. ఇంటి స్థలం,వ్యవసాయ గెట్ల పంచాయితీ,పాలి అన్నదమ్ము ల కొట్లాట,కులం పేరుతో దూషించడం, హత్యాచారయత్నం ,యూత్ గ్యాంగ్‌వార్ వంటి పలు రకాల కేసులని వైట్ కాలర్స్ ఆసరాగా చేసుకుంటు న్నారు.ఇలాంటి ఘటనలు జరిగిన వెంటనే పోలిస్‌స్టే షన్‌ను బాధితులు ఆశ్రయిస్తుండగా కౌన్సిలింగ్‌ల పేరుతో రాజీ మార్గానికి కృషి చేస్తున్న పోలీసులు అప్పటికీ వినకుంటే కేసులు నమోదు చేస్తున్నారు. అయితే పోలిస్‌స్టేషన్ ఆవరణలోనే కాపు కాస్తున్న వైట్ కాలర్స్ వ్యక్తులు బాధితుల కేసుల వివరాలను ఆరా తీసి పంచాయితీ చేస్తామని రాయభారం పంపి ఎంచక్కా పంచాయితీలతో సెటిల్మెంట్ చేస్తున్న తీరు కాటారంలో ఆనవాయితీ అయ్యిందని పలువురు ఆరో పిస్తున్నారు. పంచాయితీ అయ్యాక సెటిల్మెంట్ విషయంలో కాదు.. కూడదంటే బాధితులపై వైట్ కాలర్స్ దాడులకు దిగుతారన్న ఆరోపణలు లేకపోలేదు.

గొడవలు సృష్టించడమే వైట్ కాలర్స్ పని

చిన్న విషయాలకు గొడవలు పడుతున్న కొందరు వ్యక్తులు వారి గొడవలు కాస్తా వైట్ కాలర్స్ వ్యక్తులకు ఆదాయ మార్గం అవుతున్నది. ముళ్లుతో పోయే దానికి గొడ్డలిదాకా తెచ్చుకున్న విధంగా ఇంట్లో పరిష్కరించు కునేదానికి చిన్న చిన్న గొడవలను పంచాయితీల పేరుతో వైట్ కాలర్స్ వ్యక్తులను ఆశ్రయిస్తున్నారు. దీంతో చిన్న సమస్యను పెద్దగా చేసుకుంటుండగా ఇదే అదనుగా భావిస్తున్న వైట్ కాలర్స్ ఇరు వర్గాలకు ఎక్కిస్తూ సమస్య పెద్దగ చేసి ఇరు వర్గాల నుండి డబ్బులను గుంజుతున్నారు. దీంతో చేసేదేంలేక వారి అడిగినంత ఇచ్చుకుని వారి దగ్గరకు పోకుంటే బాగుండని వారిలోవారే అంతర్మధనం చెందుతు న్నారు. ముఖ్యంగా భూమి సెటిల్మెంట్ల విషయంలో వైట్ కాలర్స్ వ్యక్తులు మరింత ఆగడాలకు పాల్పడుతు న్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కాటారం మండల కేంద్రంతో పాటు గంగారం ఎక్స్‌రోడ్డులో అడ్డాలుగా ఏర్పాటుచేసుకుని సెటిల్మెంట్లు చేస్తున్నారని సమాచారం. వైట్ కాలర్స్ వ్యక్తులు స్పెషల్‌గా ఓ ప్రైవేట్ బ్యాచ్‌ని ఏర్పాటుచేసుకుంటుండగా అవసరమైతే వారు బాధితులపై దాడులకు దిగి జైలుకి కూడా వెళ్లడానికి సైతం సిద్ధంగా ఉంటారని సమాచారం. దీంతో వైట్ కాలర్స్ వలలో చిక్కుకున్న బాధితులు లబోదిబో మంటూ గమ గోడును వెల్లబోసుకుంటున్నారు.

వైట్ కాలర్స్‌పై పోలీసుల నజర్

పంచాయితీలు చేస్తామని సెటిల్మెంట్లకు పాల్పడుతున్న వైట్ కాలర్స్ వ్యక్తులపై పోలీసులు నజర్ పెట్టినట్లు సమాచారం.కాటారం మండలంలోని కొన్ని కేసుల విషయంలో పంచాయితీలు చేసి ఇబ్బందులకు గురిచే స్తున్నారని కొందరు వ్యక్తులు పోలీసులను ఆశయించగా వైట్ కాలర్స్ వ్యక్తులను పిలుపించుకుని కౌన్సిలింగ్ కల్పించినట్లు తెలిసింది. ముఖ్యంగా కొందరు వ్యక్తులు ప్రజా సంఘాల ముసుగులో సెటిల్మెంట్లు చేస్తుండగా వారికి పోలీసులు వార్నింగ్ ఇచ్చినట్లు వినికిడి. కాటారం మండలవ్యాప్తంగా పంచాయితీల పేరుతో సెటిల్మెంట్లు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారిని అరికట్టేలా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో అవ గాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు. వైట్ కాలర్స్ వ్యవస్థను పూర్తిస్థాయిలో రూపుమాపేలా పోలీస్‌శాఖ తమదైనశైలిలో దృష్టిసారించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

బాధితులే స్వచ్ఛందంగా వచ్చి ఫిర్యాదు చేయండి

కాటారం మండలంలో ఎలాంటి క్రైమ్స్ సంఘటనలు జరిగినా బాధితులే నేరుగా పోలిస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయండి. ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను కాటారంలో అమలు చేస్తున్నాం. ఎలాంటి మధ్యవర్తుల మాటలు నమ్మ కుండా స్వచ్చందంగా వచ్చి మమ్మ ల్ని కలవండి. పంచాయితీలని సెటిల్మెంట్ల పేరుతో దందా చేస్తే ఊరుకునేది లేదు.ఎంతటివారైనా సరే వారిపట్ల కఠినం గానే వ్యవహరిస్తాం.ప్రజల శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు.

- కాటారం ఎస్సై మ్యాక అభినవ్

హైదరాబాద్ సీపీగా సీవీ ఆనంద్

- విజిలెన్స్ డీజీగా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి..
- ఏసీబీ డీజీగా విజయ్ కుమార్
- పోలీస్ పర్సనల్ అదనపు డీజీగా మహేశ్ భగవత్..
- తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీలు..

అక్షరదర్బార్, హైదరాబాద్ : హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ సీవీ ఆనంద్ నియమితులయ్యారు. 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్ ప్రస్తుతం తెలంగాణ ఏసీబీ డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. సీవీ ఆనంద్ గతంలోనూ సిటీ పోలీస్ కమిషనర్ గా పనిచేశారు. 2023 ఆగస్టులో డీజీపీ హోదా కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆయనను సీపీ పదవి నుంచి తప్పించింది. తెలంగాణలో పలువురు ఐపీఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. సీనియర్ ఆఫీసర్లకు స్థానచలనం కలిగింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా 1994 బ్యాచ్‌కు చెందిన కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, ఏసీబీ డీజీగా 1997 బ్యాచ్‌కు చెందిన విజయ్ కుమార్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా పోలీస్ సిబ్బంది – సంక్షేమం విభాగం అదనపు డీజీగా మహేశ్ భగవత్‌కు, పోలీస్ స్పోర్ట్స్ ఐజీగా రమేశ్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. మహేశ్ భగవత్, రమేశ్ తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ బాధ్యతల్లో కొనసాగు తారు.

జోయల్‌కు ప్రశంసలు

అక్షర దర్బార్, భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని హనుమాన్ నగర్‌లో శేఖర్, రమ దంపతుల కుమారుడు జోయల్ అందరికీ ఆదర్శంగా నిలిచాడు... పలు రసాయనాలతో తయారు చేస్తున్న వినాయక విగ్రహాల వల్ల గాలి, నీరు కలుషితమయ్యి అనేక వ్యాధులు సంభావి స్తున్నాయని... జోయల్ నెల నుండి వీలైన సమయంలో మట్టి వినాయకులను తయారు చేసి కొంత మందికి బహూకరిం చాడు. జోయల్ తెలివి తేటలను, సమాజంపై తనకున్న అవగాహనను చూసి కాలనీవాసులు ప్రశంసించారు. ఇప్పటికైనా

ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకులనే పూజిం చాలని అని జోయల్ కోరుకున్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం
07.09.2024

కాంగ్రెస్ నాయకులే బాధ్యత వహించాలి

- ప్రజా పాలన పేరు చెప్పి చెప్పి నరహంతక పాలన
- అధికారంలోకి వచ్చిన నాటి నుంచే నెత్తుటి ఏరులు
- ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో రఘునాథపాలెం వద్ద మకాం వేసి ఉన్న దళంపై గ్రేహౌండ్స్ బలగాల దాడి
- ఇన్ ఫార్మర్ సమాచారంతో దంతేవాడ జిల్లా ఆంద్రి వద్ద పీఎల్జీఏపై కాల్పులు
- మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ప్రకటన విడుదల

అక్షరదర్బార్, ములుగు: రఘునాథపాలెం ఎన్ కౌంటర్ కు కాంగ్రెస్, ఆ పార్టీ నాయకులే బాధ్యత వహించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలను వ్యతిరేకించాలని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఎన్ కౌంటర్లను ప్రజలు, ప్రజాస్వా మిక వాదులు తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపు ఇచ్చారు. గత గురువారం భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాథపాలెం అడవిలో జరిగిన ఎన్ కౌంటర్ లో డీవీసీఎం లచ్చన్న సహా ఆరుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. అంతకుముందు ఈ నెల 3న పొరుగున ఉన్న ఛత్తీస్ గడ్ లోని దంతేవాడ జిల్లా ఆంద్రి గ్రామం వద్ద జరిగిన ఎన్ కౌంటర్ లో పార్టీ అగ్రనేత ఏసోబు సహా 9 మంది మావోయిస్టులు మరణించారు. ఈ నేపథ్యంలో జగన్ పేరుతో శనివారం ఒక ప్రకటన విడు దలైంది. ఇన్ ఫార్మర్ ఇచ్చిన సమాచారంతో డీఆర్జీ, సీఆర్పీఎఫ్ పోలీసు బలగాలు పీఎల్ జీఏ ఉన్న మకాంను చుట్టుముట్టి జరిపిన కాల్పుల్లో ఆంద్రి గ్రామం వద్ద 9 మంది కామ్రేడ్స్ అమరులైనట్లు జగన్ పేర్కొన్నారు. ఆ తొమ్మి ది మందిలో హనుమకొండ జిల్లా టేకులగూడెం గ్రామస్తుడైన ఏసోబు కూడా ఉన్నారని తెలిపారు. గురువారం టేకులగూడెంలో ఏసోబు అంతిమయాత్ర కొనసాగుతుండగానే మరో విషాద వార్త వినపడిందని, ఒక ద్రోహి ఇచ్చిన సమాచా రంతో రఘునాథపాలెం అడవిలో పోలీసులు ఆరుగురు విప్లవకారులున్న మకాంను గ్రేహౌండ్స్ బలగాలు చుట్టుముట్టి విచక్షణ రహిత కాల్పులతో నిస్వార్థంతో ప్రజాసేవ చేస్తున్న లచ్చన్న, తులసి, రాము, కోసి, గంగా, దుర్గేశ్ లను హత్య చేశారని పేర్కొన్నారు. గ్రేహౌండ్స్ బలగాలు చుట్టుముట్టిన దాడిని ఆరుగురు వీర గెరిల్లాలు వీరోచితంగా పోరాడి ముగ్గురు పోలీసులను తీవ్రంగా గాయపరిచి ప్రాణాలర్పించిన వీర యోధులకు రెడ్ సెల్యూట్. వీరోచితంగా పోరాడి ఆంద్రి గ్రామం వద్ద ప్రాణాలర్పించిన ఏసోబు, రఘునాథపాలెం గ్రామం వద్ద లచ్చన్న, తులసి, రాము, కోసి, గంగ, దుర్గేష్ లకు కన్నీటి నివాళి అర్పిస్తున్నమని ఆయన తెలిపారు.

- కాంగ్రెస్ నిర్బంధాన్ని పెంచింది

కార్పొరేటర్లకు దోచిపెట్టడం, మావోయిస్టు పార్టీని నిర్మూ లించడంలో బీజేపీ, కాంగ్రెస్ లు వేరు వేరు కాదు. రెండు ముఖాలు కలిగిన ఒకే రూపం మాత్రమే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మావోయిస్టు పార్టీని నిర్మూ లిస్తామని కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసి సాయుధ బలగాల మద్దతుతో పాటు ఆర్థిక మద్దతు కావాలని కోరారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ మావోయిస్టు పార్టీపై నిర్బంధాన్ని పెంచిందని జగన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గత ఏప్రిల్ 6న ములుగు జిల్లా వెంకటాపురం మండలం అడవుల్లో అన్నె సంతోష్ సహా ముగ్గురు సహచరులను గ్రేహౌండ్స్ బలగాలతో హత్య చేయించింది. జూలై 25న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం దామెరతోగు అడవుల్లో విజేందర్ అలియాస్ అశోక్ ను హత్య చేసింది. ఈనెల 5న రఘునాథపాలెం గ్రామం వద్ద మరో ఘటనలో ఆరుగురిని క్రూరంగా చంపింది. అధి కారంలోకి వచ్చిననాటి నుంచే కాంగ్రెస్ పార్టీ తెలంగా ణలో నెత్తుటి ఏరులు పారిస్తుంది. ప్రజా పాలన పేరు చెప్పి నరహంతక పాలన కొనసాగిస్తుంది అని జగన్ తెలిపారు.

- వినమ్రంగా జోహార్లు

దళిత దళిత పేద కుటుంబంలో జన్మించిన ఏసోబు కుటుంబం గడవడానికి ఒక భూస్వామికి పాలేరుగా పనిచేశాడు. ఎంత కష్టించిన కుటుంబం గడవకపోవ డంతో 1978లో విప్లవ రైతు కూలీ సంఘంలో చేరి భూస్వాములపై తిరుగుబాటు చేశాడు. 1991 వరకు రైతు కూలి సంఘంలో పనిచేస్తూ భూస్వామ్య వ్యతిరేక ఉద్యమాలకు నాయకత్వం వహించి కరుడుగట్టిన భూస్వాములను గ్రామాల నుంచి తరిమి పేదలకు భూములు పంచాడు. 1991లో పూర్తి విప్లవకారుడిగా పీపుల్స్ వార్ లో చేరాడు. 46 సంవత్సరాల తన విప్ల వోద్యమంలో ఏనాడు రాజీ లేకుండా ఉద్యమించాడు. 70 ఏళ్ల వయసులో కూడా దృఢంగా మొక్కవోని దీక్షతో నిలబడ్డాడని జగన్ తెలిపారు. రఘునాథపాలెంలో ప్రాణాలు అర్పించిన యువతి, యువకులు ఆదివాసి కుటుంబంలో జన్మించారు. . తెలంగాణలో విప్లవోద్య మాన్ని నిర్మించేందుకు కష్టపడ్డాడు. తులసి దాదాపు 15 సంవత్సరాలుగా విప్లవద్యమంలో పనిచేస్తుంది. రాము, దుర్గేష్ 10 సంవత్సరాలకు పైగా విప్లవోద్య మాన్ని అంటిపెట్టుకొని ఉన్నారు. కోసి, గంగాలు రెండేళ్లుగా విప్లవోద్యమంలో కొనసాగుతున్నారని జగన్ ప్రకటించారు. ప్రాణాలు అర్పించిన వీర యోధులకు వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు.

దీప్తికి భారీ నజరానా..

- రూ.కోటి నగదు పురస్కారం.. గ్రూప్ –2 ఉద్యోగం
- 500 గజాల ఇంటిస్థలం కల్పిస్తూ ప్ భుత్వం ఉత్తర్వులు
- ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయంపై క్రీడాభిమానుల హర్షం
- స్వగ్రామం కల్లెడలో సంబురాలు..

అక్షరదర్బార్, వరంగల్ : పారాలింపిక్స్ కాంస్య పతక విజేత దీప్తి జీవంజీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. కోటి రూపాయల నగదు పురస్కారంతోపాటు గ్రూప్ –2 ఉద్యోగం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు 500 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించారు. అంతేగాక.. కోచ్ ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్‌కు రూ. 10 లక్షల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ ఆణిముత్యం దీప్తికి నగదు పురస్కారం ఉద్యోగంతోపాటు ఇంటి స్థలం కేటాయించడం.. కోచ్ రమేష్ బాబుకు నగదు పురస్కారం ప్రకటించడంపై క్రీడాభిమా నుల నుంచి హర్షం వ్యక్తం అవుతోంది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి ప్రభుత్వ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు. అథ్లెట్ దీప్తి తెలంగాణ యువతకు, క్రీడాకారు లకు ఆదర్శప్రాయం అని ఆయన అన్నారు. అంతర్జాతీయ క్రీడాకారిణిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సముచితంగా గౌరవిం చడం భావి క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుం దని శివసేనారెడ్డి పేర్కొన్నారు. దీప్తి జీవంజీకి రేవంత్ సర్కార్ భారీ నజరానా ప్రకటించడంపై ఆమె స్వగ్రామం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడలో సంబురాలు మిన్నంటాయి. తెలంగాణ ప్రభుత్వం దీప్తి ప్రతిభకు సరైన గుర్తింపు, గౌరవం ఇచ్చిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

పిడుగుపాటుతో మహిళ మృతి

దుబ్బపల్లెలో విషాదం

అక్షరదర్బార్, చెల్పూర్: భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని చెల్పూరు గ్రామపంచాయతీ శివారులో గల దుబ్బపల్లెలో విషాదం చోటుచే సుకుంది. దుబ్బపల్లె గ్రామానికి చెందిన పొనగంటి సులోచన (44) శనివారం తమ గ్రామానికి పొరుగున ఉన్న భూపాలపల్లి మండలంలోని శ్యాంనగర్ గ్రామ శివారులో గల తమ వ్యవసాయ భూమిలో మిరప నారు నాటుతుండగా భారీ వర్షం మొదలైంది. అదే సమయంలో పిడుగుపాటుతో ఆమె వ్యవసాయ భూమి వద్దే మరణించారు. మృతురాలికి భర్త పొనగంటి భాస్కరరావు, పాప, బాబు ఉన్నారు. వ్యవసాయ పనికి వెళ్లిన సులోచన పిడుగుపాటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

అక్షరదర్బార్, నర్సంపేట : వరంగల్ జిల్లా నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో విషాధం నెలకొంది. పట్టణ సీఐ గన్ మెన్‌గా పనిచేస్తున్న కానిస్టేబుల్ కొమురం జగన్ గుండెపోటుతో మృతిచెందారు. మృతుడి స్వస్థలం మంగపేట మండలం చింతకుంట గ్రామం. కానిస్టేబుల్ హఠాణ్మరంతో తోటి సిబ్బంది విచారం వ్యక్తంచేశారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

జైజై గణేశా..

- కన్నులపండువగా గణపతి నవరాత్రులు ప్రారంభం
- వాడవాడలా కొలువుదీరిన విఘ్ననాథుడు
- 9 రోజులపాటు పూజలు అందుకోనున్న ఏకదంతుడు
- వైభవంగా ఏర్పాట్లు చేసిన ఉత్సవ కమిటీ బాధ్యులు
- వరంగల్ ఎల్లంబజార్‌లో 40 అడుగుల భారీ విగ్రహం

అక్షరదదర్బార్, హన్మకొండ: గణపతి నవరాత్రుల కోలాహలం మొదలైంది. ఊరూవాడా భక్తిపారవశ్యంలో మునిగితేలుతోంది. 'జైజై గణేశా.. జై కొడతా..' అంటూ వీధివీధినా విఘ్ననాథుడి భక్తిగీతాలు మార్మోగుతున్నాయి. 'దండాలయ్యా ఉండ్రాల్లయ్యా.. దయుంచయ్యా దేవా..' అంటూ ఏకదంతుడి చాలీషాలు ప్రజ్వరిల్లనున్నాయి. విఘ్నాలు తొలగించే విఘ్ననాథుడిని నవరాత్రుల పాటు పూజించేందుకు ఉమ్మ డి జిల్లాలోని భక్తులు, ఉత్సవ కమిటీల బాధ్యులు ఏర్పాట్లు పూర్తిచేశారు. వినాయకచవితి పర్వదినాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఊరూరా.. వాడవాడన అందంగా ముస్తాబైన మండపాల్లో ఇవాళ ఉదయం గణపయ్యలు కొలువుదీరారు. తొలిరోజు భక్తుల పూజలందుకున్నారు. తొమ్మి ది రోజులపాటు కన్నులపండువగా ఉత్సవాలు కొనసాగనుండగా.. శుక్రవారంరాత్రి నుంచే పండుగ సందడి షురువైంది. వినాయకవ్రతం ఆచరించేందుకు అవసరమైన పూలు, పండ్లు, పత్రి ఇతర సామాగ్రి అమ్మ కాలు కొనుగోళ్లతో నగరంలోని పలు కూడళ్లు రాత్రి నుంచే కిటకిటలాడాయి. ఉమ్మ డి జిల్లాలో పలుచోట్ల

ఏర్పాటు చేసిన మట్టి ప్రతిమలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, కొన్ని చోట్ల భారీ విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా వరంగల్ ట్రైసిటీలోని మండపాలు విద్యుత్ దీపాల వెలుగులో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి.

వరంగల్‌లో భారీ మట్టి విగ్రహం

వరంగల్ భద్రకాళీ హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొదటిసారిగా వరంగల్ ఎల్లం బజార్‌లో మట్టితో 40 అడుగుల భారీ గణపతి నిర్మా ణం చేపట్టారు. ఖైరతాబాద్ తర్వాత అంతపెద్ద వినాయకుడిని వరంగల్ నగరానికి చెందిన ఆకుతోట సంజయ్ బాబు నిర్మించారు. శనివారం వేద పండితుల మంత్రోత్సవాలతో, పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన చేశారు. తొమ్మి ది రోజులపాటు రోజుకో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ విగ్రహాన్ని చూసేందుకు భక్తులు తరలివస్తున్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ..

అక్షర దర్బార్, పరకాల : పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బాసాని దయాకర్ అధ్యక్షతన శ్రీ మార్కండేయ చిట్స్ అధ్యక్షులు రాచర్ల అశోక్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోప అధ్యక్షులు లలిత సంస్థల అధినేత డాక్టర్ పి. రాజేశ్వరప్రసాద్ హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం గత 15 ఏళ్ల నుండి పద్మశాలీల ఆధ్వర్యంలో చేపట్టడం హర్షణీయం అన్నారు. భక్తులు మట్టి గణపతిని పూజించి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మెండు రవీందర్, పోప ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు, కందకట్ల రాజు, కోమాకుల రాజేందర్, రాచర్ల శ్రీధర్, పల్నాటి సతీష్, రాజేందర్, మంతెన ఈశ్వరయ్య, రాచర్ల వెంకటేశ్వర్లు, దార్న కుమారస్వామి, వంగర రమేష్, నరేందర్, లక్ష్మణ్, శ్యామ్, సతీష్, సంతోష్ పాల్గొన్నారు.

బైక్ నుంచి పడి మహిళ మృతి...

అక్షర దర్బార్, కేసముద్రం : ద్విచక్రవాహనం పైనుంచి జారిపడి మహిళ మృతి చెందింది. ఈ ఘటన ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ నల్లాల బావి సమీపంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన కంచె రాజమణి (50) తన భర్త

మొగిలితో కలిసి కేసముద్రం మండల కేంద్రంలో వినాయకుడి పూజా సామాగ్రి కొనుగోలు చేసేందుకు గ్రామం నుండి బయలుదేరారు. ఈ క్రమంలో ఉప్పరపల్లిలోని నల్లాలబాయి సమీపంలో వెనకాల కూర్చున్న రాజమణి రోడ్డుపై జారిపడింది. తలకు బలమైన గాయం తగలడంతో 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళి తెలిపారు.

ఆసుపత్రి ఎదుటే రోగుల వాహనాలు

- రోడ్డుపై పార్కింగ్‌తో బాటసారుల అవస్థలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

అక్షర దర్బార్, తొర్రూరు : పట్టణ కేంద్రంలోని రోహిత్ పిల్లల హాస్పిటల్ ముందు పార్కింగ్ ఏరియాను తలపించే విధంగా వాహనాలు నిలపడంతో ఇటు పాదచారులు, అటు వాహనదారులకు దినదిన గండంగా మారింది. పార్కింగ్ స్థలం లేకుండా హాస్పిటల్ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడం గమనార్హం. రోగుల నుండి వచ్చే డబ్బును దండుకొని పనిచేయడమే తప్పా.. వారికి వసతులు కల్పించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ హాస్పిటల్ ముందు చింతలపల్లి గ్రామానికి వెళ్లే రహదారి ఉండడంతో వాహనాల

పార్కింగ్‌తో చుట్టుపక్కల కుటుంబాలకు ఇబ్బందిగా మారిపోయింది. అదేవిధంగా పిల్లలకు వాడే ఇంజక్షన్లు, సైలెన్ బాటిళ్లు, వ్యర్థ పదార్థాలను పక్కనున్న ఖాళీ స్థలాల్లో విచ్చలవిడిగా పడవేయడంతో వాటి నుండి వెలువడే దుర్వాసనకు స్థానిక కుటుంబాలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై తొర్రూరు మున్సిపల్ కమిషనర్ స్పందించి రోహిత్ పిల్లల హాస్పిటల్ నిర్వాహకులపై చర్యలు తీసుకొని చింతలపల్లికి వెళ్ళే వాహనదారులకు, పాదచారులకు చుట్టుపక్కల నివసించే ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

గణపతికి గండ్ర దంపతుల పూజలు

భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వేడుకలు

అక్షర దర్బార్, భూపాలపల్లి: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో గణనాథుడు కొలువుదీరారు. భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినయ్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడితోపాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమాల అనంతరం ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. మన దేశం సంస్కృతి, సంప్రదాయాలు ఇతర దేశాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని, ప్రజలంతా ఈ నవరాత్రి ఉత్సవాలను ఐక్యమత్యంతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. వినాయక మండపాల నిర్వాహకులు, యూత్ పోలీసులు, ఇతర అన్ని శాఖల అధికారులు చెప్పే సలహాలు, సూచనలు తప్పక పాటించాలని అన్నారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. స్వామి కరుణ కటాక్షాలతో భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఎమ్మె ల్యే ఆకాంక్షించారు.

పూరీ రథం సెట్టింగ్‌లో గణపతి..

అక్షరదర్బార్, వరంగల్ : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరంగల్ నర్సంపేట రోడ్డులోని హోల్సేల్ కాంప్లెక్స్ లో పూరి జగన్నాథుని రథం మాదిరిగా ఏర్పాటు చేసిన సెట్టింగ్‌లో గణనాథున్ని నిలిపి పూజలు నిర్వహించారు. కాంప్లెక్స్ లోని మహాలక్ష్మి ఆలయ అర్చకులు అన్నవజ్జల భరత్ కుమార్ పూజలు చేసిన అనంతరం భక్తుల దర్శనానికి అనుమతినిచ్చారు. ప్రత్యేక సెట్టింగ్ లో అలంకరించిన వినాయకుని దర్శనం చేసుకుని భక్తులు ప్రసాదాలను స్వీకరించారు. కాంప్లెక్స్ అధ్యక్షుడు తోట జగన్నాథం ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

వినాయక చవితికి గణపతిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధానంగా వ్యాపార వర్గాలు మంగళవారం గణపతికి ప్రత్యేక పూజలు చేస్తారు. మహారాష్ట్రలో ఇది మరీ ఎక్కువ. ముంబైలో సిద్ధి వినాయకుడికి మంగళవారం ప్రత్యేక పూజలు చేస్తారు. ఎంతో భక్తిగా నమస్కరిస్తూ పూజించే బంగారుకొండ ఆయన. ఈ స్వామి నామాలను గురించి, రూప విశేషాలను గురించి గణేశ ఉత్తరతాపిన్యుపనిషత్తు, బ్రహ్మ వైవర్తపురాణం గణపతి ఖండం, గణేశపురాణంలాంటి పురాణాలు, ఉపనిషత్తులు చక్కగా వివరించి చెబుతున్నాయి.

వ్యాపారస్తులకు సిద్ధి వినాయకుడు

ముంబైలో ప్రత్యేక ఆలయం ప్రసిద్ధి

ముంబై, (ఆర్ఎన్ఎ): వినాయక చవితికి గణపతిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధానంగా వ్యాపారవర్గాలు మంగళవారం గణపతికి ప్రత్యేక పూజలు చేస్తారు. మహారాష్ట్రలో ఇది మరీ ఎక్కువ. ముంబైలో సిద్ధి వినాయకుడికి మంగళవారం ప్రత్యేక పూజలు చేస్తారు. ఎంతో భక్తిగా నమస్కరిస్తూ పూజించే బంగారుకొండ ఆయన. ఈ స్వామి నామాలను గురించి, రూప విశేషాలను గురించి గణేశ ఉత్తరతాపిన్యుపనిషత్తు, బ్రహ్మ వైవర్తపురాణం గణపతి ఖండం, గణేశపురాణంలాంటి పురాణాలు, ఉపనిషత్తులు చక్కగా వివరించి చెబుతున్నాయి. నిత్యస్థితసత్యుడు కనుకనే గణేశుడు తొలి పూజలందుకుంటున్నాడు. ఆ స్వామిని కీర్తించటానికి ఎన్నెన్నో నామాలున్నాయి. అయితే వాటిలో ప్రధానంగా ఎనిమిది నామాలు కనిపిస్తున్నాయి. గణేశుడు, ఏకదంతుడు, హేరంబుడు, విఘ్ననాయకుడు, లంబోదరుడు, శూర్పకర్ణుడు, గజ వక్త్రుడు, గుహాగ్రజుడు అనేవి ఆ ఎనిమిది నామాలు. విఘ్నాలను ఖండిరచేవాడు లేదా నశింపచేసేవాడు అనే అర్థంలో విఘ్ననాయక నామం కనిపిస్తుంది. విఘ్ననాయకుడి గొప్పతనాన్ని గుర్తించిన విష్ణువు, శివుడు ఆయనకు వివిధ మృష్టాన్నాలను నైవేద్యంగా ఇచ్చారు. వాటిని స్వీకరించిన ఆ గణపతి ఉదరం ఎంతో పెద్దదిగా అయింది. ఆ సమయంలో లంబోదరుడు అనే పేరు వచ్చింది. విశ్వాన్నంతటిని తన కడుపులో దాచుకున్న కారణంగా కూడా లంబోదరుడు అనే పేరు స్థిరపడింది. గణపతికి ఉండే చేటలంత చెవులు భక్తుల మనస్సులలోనూ, జీవితాలలోనూ ఉండే సకల విఘ్నాలను చెరిగేస్తాయనే అర్థంలో ఈ పేరు స్థిరపడిరది. గజశిరస్సుతో ఉంటాడు కనుక గజవక్త్రుడు, గజాననుడు అనే పేర్లొచ్చాయి. ఆయనను పూజిస్తే సకల విఘ్నాలు తోలగిపోతాయన్నది నమ్మి క. అందుకే ఆయనను కొలుస్తుంటారు.

ప్రకృతితో మమేకం

మట్టి వినాయక పూజల వెనక ఆంతర్యం ఇదే

అక్షర దర్బార్, వరంగల్ : వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు.. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి.ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానంద పడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మి ది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మి ది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి

స్వేచ్ఛ సిద్ధి

భారతీయులను ఏకం చేసిన వినాయక చవితి

బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో ఏటా ఉత్సవాలు

అక్షర దర్బార్, హైదరాబాద్ : స్వాతంత్రోద్యమంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకుని వచ్చేందుకు వినాయక నవరాత్రలను బాగా ఉపయోగించుకున్నారు. ప్రజలను భక్తిభావంతో ఏకం చేసి బ్రిటిషర్లకు వ్యతిరేకంగా నడిపించారు. ఇందులో భాగంగా ఇంటికే పరిమితమైన గణపతి పూజను నవరాత్రులుగా మలిచిన ఘనత లోకమాన్య బాలగంగాధర తిలక్ సొంతం. బ్రిటిష్ ప్రభుత్వ నిర్బంధాన్ని ధిక్కరించేందుకు, దైవభక్తికి దేశభక్తిని జోడించిన అపురూప సందర్భం గణపతి నవరాత్రులు. వలస పాలనలో వివక్షకు లోనవుతున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పునరుద్ధరించేందుకు తొమ్మి ది రోజుల వేడుక ఒక ప్రత్యేక సందర్భం. జాతీయోద్యమంలో భాగంగా మహారాష్ట్ర పుణెలో 1893లో లోకమాన్య తిలక్ గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు పిలుపునిచ్చారు. ఆ స్ఫూర్తి భాగ్యనగరానికీ వ్యాప్తి చెందింది. ఆనాటి నుంచి ఇప్పటి వరకు గణపతి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. దేశభక్తి, స్వాతంత్య కాంక్షను సామాన్యుల్లో రగిలించేందుకు, గమ్యం తెలియని బాటసారి లా అయోమయంలో ఉన్న యువతను ఒక సామాజిక లక్ష్యం దిశగా నడిపించేందుకు, 127 ఏళ్ల క్రితం మహారాష్ట్రలోని పుణె కేంద్రంగా సర్వ జనైక్య గణేశ్ ఉత్సవాలకు లోకమాన్య బాలగంగాధర తిలక్ పిలుపునిచ్చారు. గణపతి నవరాత్రులను సామాజిక వేదికలుగా మలిచారు. ఆ జాతియోద్యమ స్ఫూర్తి దేశవ్యాప్తంగా వ్యాపించింది.

స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించిన తిలక్

పిలుపుతో కొందరు భాగ్యనగరవాసులు ముందుకొచ్చారు. నగరంలో స్థిరపడిన కొందరు మహారాష్ట్రీయులు సామూహిక వినాయక పూజకు నాంది పలికారు. దాదాపు 125 ఏళ్ల క్రితం అలా హైదరాబాద్‌లోని గణపతి ఉత్సవాల శోభ ప్రారంభమయ్యింది. భాగ్యనగరంలో గణేశ్ ఉత్సవాలు తొలిసారిగా పాతబస్తీలోని శాలిబండ ప్రాంతంలో ప్రారంభమయ్యాయి. కొందరు మరాఠాలు 1895లో గణేశ్ ఉత్సవాలను సామూహికంగా నిర్వహించడం ప్రారంభించారని చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది. 1895, మార్చి 27న శాలిబండలో ఉగాది పర్వదినం రోజున భారత గుణవర్ధక్ సంస్థను స్థాపించారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న మహారాష్ట్రీయులైన బాలచంద్ర దీక్షిత్, వక్రతుండ దీక్షిత్, నారాయణరావు పిల్‌ఖానె, లక్ష్మణరావు సదావర్తె, దాదాచారి కాలె తదితర మిత్ర బృందం సారథ్యంలో మరికొందరి స్థానిక కాయస్తులు, వ్యాపారవేత్తల సహకారంతో ఆ మరాఠా సంస్థను నెలకొల్పారు. అప్పటి నుంచి కులమతాలకతీతంగా అందరూ కలిసి గణపతి మండపాలను నెలకొల్పడం, తద్వారా రాజకీయ చర్చలు, స్వాతంత్య స్ఫూర్తిని యువతలో ప్రేరేపించే సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించే క్రతువుకు శ్రీకారం జరిగింది. ఆ సంస్థ పాలకవర్గ సభ్యులు నేటికీ గణేశ్ నవరాత్రి వేడుకలను కొనసాగిస్తున్నారు. అప్పట్లో చెరువుల్లోని నల్లమట్టినే వినాయక ప్రతిమల తయారీకి వాడేవారు. చవితినాడు మట్టిగణపయ్యను ప్రతిష్ఠించి, తొమ్మి ది రోజుల పాటు పూజ కార్యక్రమాలు నిర్వహించేవారు. సాయంత్రం వేళల్లో 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు జానపద నృత్యాలు, గీతాలాపన, భక్తి కీర్తనలు, భజన, పారాయణం, పద్య, ఇతిహాస నాటకాలు, సంగీత కచేరీ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు, ధనిక, పేద తేడా లేకుండా అందరూ ఆ కార్యక్రమాలు చూసేందుకు పెద్ద ఎత్తున మండపాల వైపు తరలి వచ్చేవారు. ఆ పూజా కార్యక్రమాలు, కళా ప్రదర్శనలే దేశ సమైక్యతకు స్ఫూర్తిగా నిలిచేది. అలాంటి పరిస్థితులలోనూ నిజాం ప్రభుత్వం సమ్మ తించేలా గణపతి నవరాత్రులు నగరంలో జరగడం విశేషం. ప్రారంభంలో శాలిబండ నుంచి నగరంలో మరికొన్ని ప్రాంతాలకు గణేశ్ ఉత్సవాలు విస్తృతమయ్యాయి. తొమ్మి ది రోజుల పాటూ రోజూ సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు చూసేందుకు కుటుంబంతో సహా వెళ్లేవాళ్లం. రెండు కళ్లు చాలవు అన్నంతగా సంబరాలు జరిగేవి. పదో రోజు తెల్లవారుజామున పిల్లలు, పెద్దలు అంతా కలిసి మట్టి గణపతిని ఊరేగింపుగా తీసుకెళ్లి మూసీలో నిమజ్జనం చేసేవాళ్లు. అలా మొదలైన ప్రస్థానం ఇప్పుడు ఊరూవాడా విస్తరించింది. ఛత్రపతి శివాజీ పరిపాలనా సమయంలోనే మరాఠా రాజ్యంలో వినాయక ఉత్సవాలు ప్రారంభం అయ్యాయని కొందరు చరిత్రకారులు అంటారు. వినాయకుడిని పీష్వాలు తమ కులదేవుడిగా ఆరాధిస్తారు. కనుక 17వ శతాబ్దంలో శివాజీ చేతుల మీదుగా గణపతి నవరాత్రులు ప్రారంభమయ్యాయని కొందరి అభిప్రాయం. ఆయన స్ఫూర్తి కొనసాగింపుగా లోకమాన్య తిలక్ శివాజీ ఉత్సవాలు, గణేశ్ ఉత్సవాలను ప్రారంభించారని చారిత్రక అధ్యయనకారులు చెబుతారు. భాగ్యనగర గణపతి నవరాత్రి ఉత్సవాలు నగర ప్రజల సామరస్య జీవనానికి, ఐకమత్యకు అద్దం పడతాయి. హైదరాబాద్‌లోని కొన్ని వినాయక మండపాలలో లంబోదరుడి లడ్డూ ప్రసాదాన్ని కొందరు ముస్లిం, క్రిష్టియన్లూ వేలంపాట ద్వారా దక్కించుకోవడం అందుకు తార్కాణం. అంతేకాదు, చార్మినార్ తదితర ప్రాంతాలలో గణపతి శోభాయాత్ర సమయంలో కొందరు ముస్లింలు ఎదురెళ్లి భక్తులకు మంచినీరు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన సందర్భాలెన్నో ఉన్నాయి. అలా నగరంలో వినాయకచవితి జోష్ నెలకొంది. రోడ్ల నిండుగా విగ్రహాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఆ తరవాతే లడ్డూ వేలాలు మొదలయ్యాయి. బాలాపూర్, ఖైరతాబాద్ ప్రసిదిద్ధికెక్కాయి.